జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 21 | జనవరి | 2026 ◆ పేజీలు : 5



# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక,ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు
- మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ
- ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని

మిగతా 2 లో...



# రామచంద్రుడు అనుగ్రహంతోనే సుఫలా యాత్ర

- ఎలాంటి రాజకీయ, స్వప్రయోజనాలు లేవు.
- మానవులు ఆలోచన చెడితే... జీవితమంతా విషమే.
- రైతులకు, భూమికి, సమాజం క్షేమం కోసమే యాత్ర.
- సిద్దార్థ యోగ విద్యాలయం వద్ద యాత్ర ప్రారంభించిన చిన్న జీయర్ స్వామి

నేలకొండపల్లి, జనవరి 20 ప్రజా జ్యోతి: అందరికి ఆరోగ్యం... భూమికి ,రైతులకు,సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ యోగ. విద్యాలయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు. తొలుత " జరిగిన సభలో ఆయన మాట్లాడారు... రామచంద్రుడు అనుగ్రహం తోనే " నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు.సుఫలా అయినా భూమిని నిస్పలంగా చేసే ప్రయత్నాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరిని పోషించే భూమి ని రెండు, మూడు పంటలు పండిస్తే తాగటానికి కూడ నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాస ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు. మనిషికి కావాల్సిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాలిని, నీటిని, నేల ను మనిషి పాడు చేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్ల కు పూర్వమే ప్రకృతి పై

మిగతా 2 లో...



# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద

మిగతా 2 లో...

# మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టరేట్ నందు మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ ను అవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం,ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు .తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ సొసైటీ (TGMREIS) ఆధ్వర్యంలో 2026–27

మిగతా 2 లో...

# ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ లోని సిసిఎల్ఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రీ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిసిఎల్ఎ కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని

మిగతా 2 లో...

## రామచంద్రుడు అనుగ్రహంతోనే సుఫలా యాత్ర



(మొదటి పేజీ తరువాయి... )

దాడి జరుగుతుందని అన్నారు. ప్రతీ వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. ప్రకృతి బాగున్నప్పుడే మనిషి బాగుంటాడన్నారు. మనిషి ఒంటరి జీవి కాదని...సంఘజీవి అన్నారు. సర్వ సేవ చేసినప్పుడే మాదవ సేవ చేసినట్లు అన్నారు. మాదవ సేవగా సర్వ ప్రాణి సేవ అన్నారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మంచి భూమి, మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు, భూమి కి సమాజం కు క్షేమం,కలగాలనే ఉద్దేశ్యంతో సుఫలా యాత్ర ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రకృతి, గోవులను, భూమాత ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాటిని నాశనం చేసి.. మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని..కుటుంబాలు బాగుండాలని అందుకు సుఫలా యాత్ర ను చేపట్టినట్లు తెలిపారు. యోగ విద్యాలయం నుంచి... రామదాసు మందిరం వరకు పాదయాత్ర.. "సిద్ధార యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకు ' సుఫలా యాత్ర ను నిర్వహించారు. ఆయన వెంట పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రామదాసు మందిరం లో ఘనంగా స్వాగతం పలికారు. మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రామదాసు కాంస్య విగ్రహాంకు నివాళులు అర్పించారు. అనంతరం ఆడిటోరియం లో ప్రసంగించారు. 100 ధాన్య రకాలను ప్రదర్శించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు. పండ్ల ను ప్రదర్శించారు. గోవుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, సీపీఐ జాతీయ నాయుకులు కె. నారాయణ, నల్లమల్ల వెంకటేశ్వరరావు, డాక్టర్.కె.వై.రామచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి... )

విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు

(మొదటి పేజీ తరువాయి... )

వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు,ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు



(మొదటి పేజీ తరువాయి... )

జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించాలి.

- అడిగిన సమాచారం 30 రోజులలో ఇవ్వాల్సిందే
- ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రజాజ్యోతి:** సమాచార హక్కు చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత పెండింగ్ లో ఉన్న 17 వేల కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా పర్యటించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 15 జిల్లాలో కేసులు పెండింగ్ లు లేకుండా చేసినట్లు తెలిపారు. చట్టం ఆదేశాలను తప్పకుండా అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. అధికారులు పారదర్శకంగా పని 'చేసేందుకు చట్టం ను ఉపయోగించుకోవాలని సూచించారు. సమాచారం అడిగిన నెల రోజులలోనే సమాచారం అందించాలని ఆదేశించారు. సమాచారం ఇవ్వటంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. సమాచార చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.. ఆర్టీఐ ద్వారా వ్యక్తిగతం మినహా అన్ని సమాచారాలు ఇవ్వాల్సిందేన్నారు. చట్టం అందరికి ఒక్కటేనని అన్నారు. అక్కడక్కడ కొంత మంది బ్లాక్ మెయిల్ చేసి ఉండవచ్చు కానీ...అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాస్తవాలు ఇవ్వటానికి ఎందుకు భయపడాలని అన్నారు. ప్రభుత్వం చట్టం ను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టం పై విశ్వాసం పెంచేలా పని చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరకు చట్టం ను వినియోగించుకోవాలని...అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటి సభ్యులు జిల్లా శంకర్, అగ్రి కల్చరల్ సోసైటీ సలహాదారులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, చిర్రా రవి పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి... )

, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటివరకు 3500మంది లైసెన్స్ సర్వేయర్లను కేటాయించినట్లు, ఈ నెలలో మరో 2000 మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సర్వే ప్రక్రియ చేసినట్లు తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్సుడ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎల్ఎ కు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న చోట సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజు వారీ నివేదిక సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్ లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండల తహశీల్దార్లు సైదులు, శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అక్కున చేర్చుకొని అంగవైకల్యాన్ని దూరం చేయాలి

- ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఈఓ కామల్ల సునీల్





**తిరుమలాయపాలెం జనవరి 20 (ప్రజా జ్యోతి )** మనిషి జీవితంలో అంగవైకల్యం కేవలం శరీరానికి తప్ప వారి జీవన విధానానికి అడ్డం కాదని ప్రతి మనిషి దివ్యాంగులని అక్కున చేర్చుకొని వారి అంగవైకల్యాన్ని దూరం చేయాలని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఈవో కామల్ల సునీల్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జరిగిన దివ్యాంగుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల జీవన విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వారిని బాల్య వయసులోనే గుర్తించి తగిన మానసిక చికిత్స అందించినట్లయితే మంచిగా ఉన్న పిల్లలు లాగానే అంగవైకల్యం దూరం అవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి చికిత్స అందిస్తుందని ప్రభుత్వాల ద్వారా అందించే వారి రోజువారి జీవనం కోసం అందించే యంత్రాలను సద్వినియం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా వైద్య సిబ్బంది అయినా హెచ్ ఈ ఓ హెల్త్ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు గ్రామాలలో వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వాలు పెన్షన్లు అందిస్తుందని పూర్తి రాయితీలతో యంత్రాలను ప్రభుత్వ బస్సులలో రైళ్లల్లో పూర్తి రాయితీతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వారికి ఆర్థికంగా అండగా ఉంటూ ప్రతినెల పెన్షన్లు అందిస్తుందని కొంతమంది దివ్యాంగులు అవగాహన లేకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వాళ్ళు కోల్పోతున్నారని వారి కోసం ప్రత్యేకంగా పిండిప్రోలు గ్రామంలో చైల్డ్ మానసిక వ్యాధి నిరోధక సిబ్బంది ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ మానసిక బాధపడే పిల్లలను ఆ కేంద్రానికి పంపడం ద్వారా వారికి సరైన అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, పంచాయతీ కార్యదర్శి టి రాము, ప్రాథమిక పాఠశాల ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి మానసిక వికలాంగుల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రేమ్ కుమార్, ఇందిరా దేవి, క్రాంతి, అంగన్వాడి కార్యకర్తలు పప్పుల పూజల కేతమ్మ,, సాలె విజయ రాణి, మాధురి, ఆశ వర్కర్లు జ్యోతి, సుజాత, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు

- సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువులను నిరోధించాలి.
- సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె. నారాయణ



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రజా జ్యోతి:** సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని...అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్నజీయర్ స్వామి లౌకిక ఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని... కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్. బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి, నారాయణ, కనకబండి సీతారాములు, పి.శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# మంగాపురంలో డ్రైనేజీ పనులు



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో డ్రైనేజీ కాలువలు మురుగు నీటితో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలు, ఈగలు,ఇతర క్రిమి కీటకాలు పెరిగి, వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తక్షణమే స్పందించి, సర్పంచ్ అశోకా రాణి ( రాధా కృష్ణమూర్తి ) కాలువలను శుభ్రపరచారు. దీంతో గ్రామంలో విధులని శుభ్రంగా ఉండటంతో, గ్రామ ప్రజలు సర్పంచ్ ను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధా కృష్ణ దిరావత్ రాధాకృష్ణమూర్తి, భూక్య బుడక నాయక్, భూక్య గోబ్రియా, నాయక్, భూక్య సితియా నాయక్, సుమన్ భూక్య భాను భాను పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ గా క్రాంతి కుమార్

- ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావు నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్





**సత్తుపల్లి జనవరి20(ప్రజా జ్యోతి )** సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ తీగల క్రాంతి కుమార్ ను ఐఎన్టియుసి సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా , సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావును నియమిస్తున్నట్టు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు , కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. క్రాంతి కుమార్ , కోటేశ్వర్ రావులు తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి,సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ మరియు కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

# బచ్చోడు గ్రామంలో డోక్రా మహిళలకు భవన నిర్మాణం కోసం కాళీ స్థలం సంత నిర్వాహణ కొరకు స్థలాన్ని కేటాయించాలి

- మండల తహశీల్దార్ ఎంపీడీవోకు వినతి పత్రంమును అందించిన గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్





**తిరుమలాయపాలెం జనవరి 20 ప్రజా జ్యోతి** బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, గ్రామ సెక్రెటరీ నిఖిల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోళ్ళ వెంకట్రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిపాటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎమ్మార్వో ఎంపీడీవోకు డోక్రా మహిళల సమస్యల పరిష్కారానికి వినతి పత్రాన్ని అందించారు, అనంతరం తీర్మానం లో ఉన్న విషయాలు,డోక్రా మహిళలకు భవన నిర్మాణం కోసం కాళీ స్థలం ఇప్పించాలని కోరుతూ డోక్రా మహిళల సమస్యలను వివరిస్తూ,కాళీ స్థలం ఇప్పించడం ద్వారా డోక్రా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుంది మండల తహశీల్దార్ చర్యలు,డోక్రా మహిళల సమస్యలను పరిశీలించి, కాళీ స్థలం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపార డోక్రా మహిళలకు అవసరమైన సహాయం అందజేస్తామని హామీ తెలియపరిచిన మండల తాహశీల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ శీలార్ సాహెబ్, డోక్రా మహిళల సమస్యలకు పరిష్కరిస్తామని, వారు మాట్లాడుతూ తెలిపారు ఈ సందర్భంగా బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ బోళ్ల వెంకట్రావు నందిపాటి రమేష్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# వైరా పురపాలక మొదటి మహిళా చైర్ పర్సన్ గా ఇందుమతి..!

ఖమ్మం వైరా: జనవరి 20 ప్రజా జ్యోతి మున్సిపల్ ఎన్నికల జోరు ఊపందుకుంది వైరా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకి దరఖాస్తులు సమర్పించారు. పోటా, పోటీగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే రిజర్వేషన్లు ప్రకటించడంతో వార్డుల భారీగా రిజర్వేషన్ లకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 22న నోటిఫికేషన్ రానుంది అనేది సమాచారం. అయితే మున్సిపాలిటీ ఏర్పడి ఐదు ఏళ్ల పూర్తిఅయిన సందర్భంగా రెండో సారి ఎన్నికలు జరుగుతున్నాయి. గత మొదటిసారి ఎన్నికల్లో ఎస్సీ జనరల్ కి చైర్మన్ పదవి దక్కగా ఈసారి మహిళ జనరల్ కి చైర్ పర్సన్ కేటాయించడం జరిగింది. ఈ క్రమంలో అనుహేంగా చైర్పర్సన్ అభ్యర్థిగా మాజీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సతీమణి ఇందుమతి వెలుగులోకి వచ్చారు. ఆమె దిద్దిపూడి కౌన్సిలర్ గా బరిలో గెలిచి చైర్ పర్సన్ గా నియమితులవుతారని ప్రచారం ఉంది. పువ్వాళ్ల దుర్గప్రసాద్ గతంలో వైరా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉంది. ఆయనకి స్నేహభావం



కలిగిన వ్యక్తిగా పేరు ఉంది. అందరితో అభిమాన పలకరింపుతో ఉంటారని ప్రజల్లో మంచి భావన ఉంది. గత ఏడాది వరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ గా పని చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడుగా పేరున్న దుర్గాప్రసాద్ సతీమణి చైర్పర్సన్ అవుతారని పుర ప్రముఖుల్లో చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రాన్ని, జిల్లాని నడుపుతున్న నాయకులంతా వైరా ప్రాంతానికి చెందిన వారే కావడంతో మునిసిపాలిటీ క్లీన్ చీప్ చేసి 20 స్థానాలు గెలుచుకొని, పువ్వాళ్ళ ఇందుమతిని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమించాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్లు తెలిసింది. మున్సిపాలిటీ గెలుపు బాధ్యతలు స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తోపాటు, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యం తమ రాజకీయ ఎత్తులతో ప్రత్యర్థులకు ఒక్క సీటు దక్కకుండా మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని పావులు కదుపుతున్నారని సమాచారం. జిల్లాలో మున్సిపాలిటీల నిర్వహణ మొత్తం మంత్రి కొండా సురేఖ పర్యవేక్షణలో జరగనునట్టు తెలిసింది. పొత్తు ధర్మంలో భాగంగా సిపిఐ టిడిపితో పొత్తు పెట్టుకుని జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు కైవాసం చేసుకోవడానికి కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది.

## పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

♦ ఎయిర్ పోర్ట్ అథారిటీ ఏజీఎం.




కారేపల్లి, జనవరి 20, ప్రజా జ్యోతి: విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మంగళవారం సింగరేణి మండలం గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచ్.ఎం టి.వెంకటరమణ అధ్యక్షతన కామేపల్లి, కారేపల్లి విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎయిర్పోర్ట్ అథారిటీ ఏజీఎం వెంకన్న మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయి ఎదగడానికి పదవ తరగతి తొలిమెట్టున్నారు. పదవ తరగతి అనంతరం విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. పరీక్షల సమయం వచ్చిందని ఎలాంటి ఆందోళన చెందకుండా పాఠ్యాంశాల పునర్చరణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాములు, ఉపాధ్యాయులు నెహ్రూ , భాస్కరరావు, తులసీదాస్ , ఇస్లావత్ హచ్యా నాయక్, బాలు, సక్రాం, బానోత్ మోహన్ నాయక్ ,కనకదుర్గ, ప్రమీల, కళ్యాణి, ద్రౌపతి,మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో చెక్కుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక 42 డివిజన్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో పేదలకు మంజూరైనట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించి డివిజన్ ను అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గౌస్, షాదీఖానా డైరెక్టర్ సమద్,డివిజన్ నాయకులు రాంబాబు,రమేష్, పర్వీన్, రషీద్, షౌకత్,సమీనా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట




ముదిగొండ జనవరి 20(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి విద్యుత్ శాఖ అధికారి ఏఈ మాట్లాడుతూ విద్యుత్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో విద్యుత్ అత్యవసర సమస్యలు ఉన్నట్లయితే తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఒక టోల్ ఫ్రీ నెంబర్ కేటాయించడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్1912 కి అత్యవసర సమయంలో కాల్ చేసి తమ సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మ్యాన్ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,నారాపొంగు చిన్న ఉపేందర్,మరీదు యాలాద్రి, ఆర్ఎంపీ డాక్టర్, దాసరి రామారావు, తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కావద్దు

♦ రోడ్డు ప్రమాదాల నివారణ

♦ ఉద్యమంలా ముందుకు సాగాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, వాహనాల డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని తెలిపారు.

## జిలుగుమడులో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన ఉపముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క



మధిర ప్రజా జ్యోతి మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఒక్కరోజే మొత్తం 10,272 చీరల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో సుమారు ఐదు వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారని, ఇంకా మరో 5,000 మంది మహిళలు సభ్యులుగా చేరాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్వయం సహాయక సంఘాల్లో చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఏడాది కాలంలో పూర్తిచేసి, శుభ్రతతో కూడిన ఆదర్శ నగరంగా మధిరను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పనుల సమయంలో కొంత అసౌకర్యం ఎదురైనా, భవిష్యత్‌లో మెరుగైన జీవన ప్రమాణాల కోసం అందరూ సహకరించాలని కోరారు. డ్రైనేజీ పనులు పూర్తైన తర్వాత పట్టణమంతటా కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని, మధిరను ఆధునిక వసతులతో కూడిన పట్టణంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెల్లు భరోసా ఇచ్చారు.

# యూకే ఇండియా ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో దెందుకూరు గ్రామంలోనీ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ మాజీ కేంద్ర మంత్రి రెబెల్ స్టార్ స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు గారి 87వ జయంతి సందర్భంగా మధిర నియోజకవర్గంలో యూకే ఇండియా ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి ప్రసీద గారు, మల్లు సూర్య విక్రమాదిత్య గారు నిర్వహించిన ఉచిత మెగా షుగర్ (డయాబెటిస్) వ్యాధి చికిత్స శిబిరాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణం రాజు గారి సతీమణి ఉప్పలపాటి శ్యామల గారు, డాక్టర్ వేణు గారు, అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ నందిని మల్లు గారు పాల్గొన్నారు. యూకే (UK), ఇండియా నుండి వచ్చిన 30 మంది ప్రముఖ అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో జరుగు



తున్న ఈ శిబిరంలో... షుగర్ వ్యాధిగ్రస్తులకు, ముఖ్యంగా పాదాలలో పుండ్లు, గాయాలు, పగుళ్లు, స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేస్తారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, లండన్ నుండి ప్రత్యేక వైద్యులు మధిర వచ్చి పేదలకు ఉచిత వైద్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. షుగర్ వ్యాధి వల్ల కాళ్లకు సోకే ఇన్ఫెక్షన్లను ముందే గుర్తించి చికిత్స తీసుకోవడానికి ఈ క్యాంప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కృష్ణంరాజు గారి కుటుంబంతో తమకు ఉన్న స్నేహబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య మరియు కృష్ణంరాజు గారి కుమార్తె ప్రసీద స్నేహభావంతో మధిర పేదల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. లండన్ లో ప్రముఖ వైద్యులైన డాక్టర్ వేణు గారు నేరుగా ఇక్కడికి వచ్చి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కృష్ణంరాజు గారి సతీమణి శ్యామల గారు, కుమార్తె ప్రసీద గారు సేవా దృక్పథంతో చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## నవశకం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్ష, నిర్వహణ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** నవ శకం వ్యవస్థాపకులు మేకల రమేష్ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోటీ పరీక్షను స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ మురళీమోహన్ విచ్చేసి పోటీ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదగాలంటే పోటీ పరీక్షలే ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థుల భవిష్యత్తులో తీర్చిదిద్దేలా పోటీ పరీక్షలు ఉంటాయని అందులోనూ నవశకం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షకి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రశ్నాపత్రాన్ని విడుదల చేయడంపై ఆయన వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ను అభినందిస్తూ ఇప్పుడు కాకుండా నడుస్తున్న కాలంలో కూడా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులకు పెట్టి విద్యార్థుల యొక్క మనస్తత్వాన్ని మనోధైర్యాన్ని పెంచాలని పోటీ పరీక్షలు రాస్తే విద్యార్థులకు మంచి జ్ఞానం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్సమయాన్ని కేటాయించి నందుకు పాఠశాల హెచ్ఎం కి అభినందనలు తెలియజేస్తూ రాబోయే కాలంలో కూడా ఇలాంటివి కార్యక్రమాలు ఎన్నో చేస్తామని మాకు సహకరించగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం షేక్ ఇస్మాయిల్ ఉప సర్పంచ్ షేక్ శభాషి పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస రావు, కోట జయరాజు , కొమ్ము శ్రీనివాసరావు సగ్గుర్తి ముత్యాలరావు, సగ్గుర్తి వెంకటేష్, దేవరకొండ సుధాకర్, రాజేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాయి మెరిట్ హై స్కూల్ను సందర్శించిన బ్రిటిష్ ప్రతినిధి బృందం




**ముదిగొండ జనవరి 20(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం కమలాపురం గ్రామపంచాయతీలో ఉన్న సాయి మెరిట్ స్కూల్లో బ్రిటిష్ స్పాన్సర్ల ప్రతినిధి బృందం సందర్శించింది. తమ సహకారంతో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించింది. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ, భాషా నైపుణ్యాలు మరియు పాఠశాల విద్యా ప్రమాణాలతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా విధానం, సదుపాయాలు మరియు స్పాన్సర్ పొందుతున్న పిల్లల ప్రగతిని వివరించారు. పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించిన ప్రతినిధులు, భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు విద్య సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం బ్రిటిష్ప్రతినిధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**బోనకల్ జనవరి 20(ప్రజా జ్యోతి )** ఈనెల 25వ నుండి 28వ తేదీ వరకు హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న మహిళా సంఘం జాతీయ మహాసభలు సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనము నందు ఐద్వా జెండాను ఆ సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఎగరవేశారు. అనంతరం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ మహానగరంలో జరిగే బహిరంగ సభకు ఇంటికో మహిళ ఊరుకో వాహనం కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల రజని, ధరావతు సునిత, నల్లమోతు వాణి, మహిళా సంఘం నాయకులు దారెల్లి పద్మ ,ఆళ్ల పుల్లమ్మ, దారెల్లి నాగేంద్రం, మార్కపుడి రజని, బోయినపల్లి లక్ష్మి ,నోముల భాగ్యమ్మ మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ



**సత్తుపల్లి జనవరి20(ప్రజా జ్యోతి )** రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం నందు విద్యార్థులకు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ గారి ఆదేశానుసారం అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత మన బాధ్యత అనే అంశంపై విద్యార్థులు వ్యాసరచన రాశారు. పర్యవేక్షకులుగా నాగేశ్వరరావు గారు వ్యవహరించారు. వ్యాసరచన పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు.

## క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

♦ ఎర్రుపాలెం ఉపసర్పంచ్ షేక్ శభాషి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటలు పోటీలు ఎరుపాలెం ఉప సర్పంచ్ షేక్ శభాషి మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని క్రీడలు విద్యార్థుల యొక్క నైపుణ్యాల్లో వెలికితీస్తాయని ఆయన పేర్కొన్నారు క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడల్లో విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేందర్ నాయక్ మండల విద్యాధికారి మురళీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఎస్ జె కే యం విద్యాసంస్థల అధినేత దండెం సత్యనారాయణరెడ్డి పీఈటి నాగేశ్వరరావు వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు

♦ మీడియా అకాడమీ చైర్మన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ,23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్(టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్ , పట్టణ అధ్యక్షులు గెంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు,కందరబోయిన నాగకృష్ణ,శ్రీధర్,సొందుమియా,కిరణ్,పొదిలపు సంతోష్కుమార్,రాకేష్,వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

